క్లుప్తంగా

పెండ్యాల ఎత్తిపోతల నుంచి నీటి విడుదల



కాలువలోకి విడుదలవుతున్న నీటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

నిడదవోలు రూరల్: విజ్జేశ్వరం వద్ద గల పెండ్యాల ఎత్తిపోతల పథకం ద్వారా కాలువలకు సాగునీటిని ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు సోమవారం విడుదల చేశారు. తొలుత గోదావరి మాతకు ఎమ్మెల్యే పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండ్యాల ఆయకట్టు పరిధిలోని 6,626 ఎకరాలకు సక్రమంగా నీటిని అందజేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తిరుమళ్ల భాగ్యలక్ష్మి, నియోజకవర్గ సర్పంచుల ప్రతినిధి తిక్కా శ్రీనివాస్, సచివాలయాల మండల కన్వీనర్ వెలగన పోలయ్య, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు ముళ్లపూడి శ్రీనివాస్‌కుమార్ చౌదరి, సొసైటీ అధ్యక్షులు సుంకవల్లి శ్రీహరి, గజ్జరపు శ్రీరమేష్, సర్పంచ్ కారింకి అన్నవరం, జలవనరుల శాఖ డీఈ సత్యదేవ్, ఏఈ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశుని హుండీల ఆదాయం రూ.2.19 లక్షలు



హుండీల ఆదాయాన్ని లెక్కిస్తున్న అధికారులు, కమిటీ సభ్యులు

పెరవలి: మండలంలోని అన్నవరప్పాడు వేంకటేశ్వరస్వామి వారి హుండీలను అధికారులు, గ్రామపెద్దల సమక్షంలో సోమవారం తెరిచి లెక్కించారు. 32 రోజులకు రూ.2.19 లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ ఈఓ జి.శ్రీనివాస్ తెలిపారు. ప్రధాన హుండీతో పాటు ఉపాలయాల హుండీలా ద్వారా ఈ ఆదాయం వచ్చినట్టు తెలిపారు. ఈ ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి వినియోగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో దేవదాయ, ధర్మాదాయ శాఖ ఈఓ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

దేవరపల్లి: కురుకూరులో అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తున్న తీగిరెడ్డి కామేశ్వరరావును అరెస్టు చేసి అతడి వద్ద నుంచి 207 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఈబీ సీఐ దిమ్మల సుధ సోమవారం తెలిపారు. కామేశ్వరరావుకు మద్యం సీసాలు సరఫరా చేసిన పల్లంట్ల బ్రాందీ షాపు సూపర్‌వైజర్ తమిర్చి సురేష్‌ను కూడా అరెస్టు చేసినట్టు ఆమె తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఈబీ ఎస్సై పి.సుధీర్, సిబ్బంది పాల్గొన్నారు.

బడి పిల్లలకు జగన్ మామ కానుకలు

- పాఠశాలల్లో పండుగలా విద్యా కానుక కిట్ల పంపిణీకి శ్రీకారం
- కొవ్వూరు డివిజన్‌లో 47,739 మందికి లబ్ధి
- ఒక్కో విద్యార్థికి రూ.2,500 విలువైన కిట్టు



దేవరపల్లి జెడ్పీ హైస్కూల్లో సోమవారం విద్యార్థినులకు జగనన్న విద్యా కానుకలు అందజేస్తున్న గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు



నిడదవోలులో సోమవారం జగనన్న విద్యా కానుకలు అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

కొవ్వూరు: 'పిల్లల చదువుకు పేదరికం అడ్డు కారాదు. చదువే మనం పిల్లలకు ఇచ్చే తరగని ఆస్తి. మీరు పిల్లలను బడికి పంపండి. మేనమామగా వారి చదువు బాధ్యతను నేను చూసుకుంటాను'. ఈ మాటలను తరచూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెబుతుంటారు. చెప్పడమే కాదు.. అక్షరాలా దానిని ఆయన ఆచరణలో పెడుతున్నారు. ఇచ్చిన మాట ప్రకారం పాఠశాలలు తెరిచే రోజునే విద్యార్థి పాఠశాల్లో చదువుకోవడానికి అవసరమైన అన్నింటినీ ఓ కిట్టు రూపంలో అందిస్తున్నారు. విద్యా సంవత్సరం మొత్తానికి సరిపోయేలా పాఠ్య, నోట్ పుస్తకాలు, డిక్షనరీ, బ్యాగు, బూట్లు, సాక్సులు, బెల్టు, మూడు జతల యూనిఫాం కలిపి జగనన్న విద్యా కానుక కింద అందజేస్తున్నారు. ఇందుకోసం ఒక్కో విద్యార్థిపై రాష్ట్ర ప్రభుత్వం రూ.2,500 చొప్పున వెచ్చిస్తోంది. కొవ్వూరు డివిజన్‌లోని మొత్తం 47,739 మంది విద్యార్థులకు జగనన్న విద్యా కానుకలు సమకూర్చడానికి రూ.11,93,47,500 ఖర్చు చేస్తున్నారు. సోమవారం డివిజన్‌లో అన్నీ ప్రభుత్వ పాఠశాలల్లోను విద్యా కానుకల పంపిణీ కార్యక్రమానికి అట్టహాసంగా శ్రీకారం చుట్టారు. తమకు ఏమాత్రం ఆర్థిక భారం లేకుండా విద్యా కానుకల అందించడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మండలాల వారీగా ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులు, వారి కానుకలకు ఖర్చు చేసిన మొత్తం

మండలం	స్కూళ్లు	విద్యార్థుల సంఖ్య	ఖర్చుచేసిన సొమ్ము రూ.
చాగల్లు	39	4,326	1,08,15,000
దేవరపల్లి	45	5,971	1,49,27,500
గోపాలపురం	53	6,042	1,51,05,000
కొవ్వూరు	56	6,913	1,72,82,500
నల్లజర్ల	54	5,984	1,49,60,000
నిడదవోలు	70	6,709	1,67,72,500
పెరవలి	48	3,947	98,67,500
తాళ్లపూడి	32	3,754	93,85,000
ఉండ్రాజవరం	40	4,093	1,02,32,500
	437	47,739	11,93,47,500

ఫీజులు భారం లేదు .. అన్నీ ఉచితంగానే..



నేను, నా తమ్ముడు గతంలో కాన్వెంట్‌లో చదువుకునే వాళ్లం. ఏటా స్కూల్ తెరిచే సమయంలో అమ్మానాన్నలకు వేలాది రూపాయలు ఖర్చయ్యేది. ఫీజు కట్టడం భారంగా ఉండేది. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనూ విద్య అందిస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం లేకుండా చేశారు. ఇప్పుడు ప్రభుత్వ పరంగా అన్నీ ఉచితంగా సమకూరుస్తున్నారు. విద్యా కానుకలు ఎంతో నాణ్యంగా ఉన్నాయి. మా లాంటి పేద విద్యార్థులకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సహకారం మరువలేనిది.

– శ్రీహరి ప్రియాదేవి, ఏడో తరగతి విద్యార్థిని, కొవ్వూరు

మా లాంటి పేదలందరికీ మేలు



నా కుమార్తెకు నాలుగేళ్లుగా క్రమం తప్పకుండా విద్యా కానుక అందిస్తున్నారు. ఏటా స్కూల్ తెరిచిన మొదటి రోజునే ఏడాదికి సరిపడా పుస్తకాలు, బూట్లు, సాక్సులు, బెల్టు వంటి ఎనిమిది రకాలతో కూడిన కిట్టు ఇస్తున్నారు. నేను ఒక ప్రైవేట్ స్కూల్లో ఆయా పనిచేస్తున్నాను. ఏటా పాఠశాలలు తెరిచే సమయంలో విద్యార్థుల తల్లిదండ్రులకు రూ.వేలు ఖర్చు చేసి వాటిని కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో చదివే పిల్లల తల్లిదండ్రులకు మాత్రం ఒక్క రూపాయి భారం లేకుండా ప్రభుత్వమే వాటిని ఉచితంగా అందించడం ఆనందంగా ఉంది.

– గుర్రాల మంగ, గృహిణి, కొవ్వూరు

జగన్ మామయ్యకు రుణపడి ఉంటాం



విద్యా సంవత్సరానికి సరిపడా పుస్తకాలు, బూట్లు, యూనిఫాం, డిక్షనరీ, సాక్సులు, బెల్టు అందించి మా తల్లిదండ్రులకు ఆర్థిక భారం లేకుండా చేశారు. మాలాంటి పేదల చదువుకు సహకరిస్తున్న జగన్ మామయ్యకు రుణపడి ఉంటాం. నాలుగో తరగతి వరకు మా అన్నయ్య, నేను కాన్వెంట్‌లో చదువుకున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిషు మీడియం విద్యతో పాటు మంచి మెనూతో మధ్యాహ్న భోజనం, విద్యా కానుకలు అందిస్తున్నారు. డిజిటల్ క్లాస్ రూమ్‌లు, బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబులు అందిస్తున్నారు. అందుకే ఐదో తరగతి నుంచి ప్రభుత్వ స్కూల్లో చేరాం.

– జొన్నకూటి జాహ్నవి, ఏడో తరగతి విద్యార్థిని

కోదండ రామాలయంలో విగ్రహాల ప్రతిష్ఠ



పోచవరం కోదండ రామాలయంలో ప్రతిష్ఠించిన దేవతామూర్తులు



హోం మంత్రి తానేటి వనితకు చిత్ర పటాన్ని అందిస్తున్న సర్పంచ్, ఆలయ కమిటీ సభ్యులు

హాజరైన హోం మంత్రి తానేటి వనిత

తాళ్లపూడి: జై శ్రీరామ్ నినాదాలతో మండలంలోని పోచవరం గ్రామం మార్మోగింది. ఈ గ్రామంలో కొత్తగా నిర్మించిన కోదండ రామాలయంలో సోమవారం సీత, లక్ష్మణ, హనుమ సమేత రామచంద్ర స్వామి వారి నూతన విగ్రహాల ప్రతిష్ఠాపన వైభవంగా నిర్వహించారు. వేదపండితుడు బ్రహ్మశ్రీ రావిపాటి వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో యంత్ర, ధ్వజ స్థాపనలు, మహా పూర్ణాహుతి, మహాకుంభాభిషేకం, విగ్రహాల ప్రతిష్ఠ జరిపారు. అనంతరం కోదండరామ స్వామి వారి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారీ అన్నసమారాధన ఏర్పాటు చేయగా, సుమారు 6 వేల మంది హాజరయ్యారు. రూ.కోటి వ్యయంతో ఈ ఆలయాన్ని సుందరంగా నిర్మించారు. హోం మంత్రి తానేటి వనిత విగ్రహ ప్రతిష్ఠాపన పూజల్లో పాల్గొని, స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. శాలువా కప్పి సీతారాముల చిత్ర పటాన్ని బహూకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కాకర్ల హేమలత, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోశిన శ్రీలేఖ, సర్పంచులు కొమ్మిరెడ్డి పరశురామారావు, గండి రాంబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు పోశిన శ్రీకృష్ణదేవరాయులు, పిట్టా శ్రీనివాస్, బండ్రెడ్డి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రుడా నిధులతో కొవ్వూరు సుందరీకరణ

పరిశీలించిన మంత్రి వనిత, చైర్‌పర్సన్ షర్మిలారెడ్డి



పట్టణ సుందరీకరణపై మాట్లాడుతున్న హోం మంత్రి వనిత, రుడా చైర్‌పర్సన్ షర్మిలారెడ్డి

కొవ్వూరు: రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) ద్వారా కొవ్వూరు పట్టణంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్టు హోం మంత్రి తానేటి వనిత ప్రకటించారు. అభివృద్ధి, సుందరీకరణ పనులు చేపట్టేందుకు రుడా చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డితో కలిసి సోమవారం రాత్రి మంత్రి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రూ.1.50 లక్షల వ్యయంతో గోష్పాదక్షేత్రం వద్ద గల ఏటిగట్టు కుడి, ఎడమ వైపు పార్కు సుందరీకరణ చేపడతామన్నారు. ఈ పనులు జూలై 8 లోపు పూర్తి చేసి వైఎస్సార్ జయంతి రోజున ప్రారంభించాలని లక్ష్యంగా నిర్దేశించామన్నారు. గోదావరి మాత విగ్రహం వద్ద సుందరీకరణ చేసి 'లవ్ కొవ్వూరు' అనే పేరుతో లైటింగ్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. నాలుగో వార్డులో ఉన్న ఖాళీ స్థలాన్ని శుభ్రం చేయించి సుందరీకరణతో పాటు జిమ్, ఆటలకు అనువుగా తీర్చిదిద్దుతామన్నారు. శివానంద మహర్షి పార్కు మధ్యలో స్కేటింగ్ రింక్ ఏర్పాటు చేస్తామన్నారు. ఆర్టీసీ గ్యారేజీకి సమీపంలో ఉన్న రోడ్డు ఈట్ అండ్ స్ట్రీట్ ఫుడ్ ఏర్పాటుకు పరిశీలిస్తున్నామన్నారు. విజయవిహార్ సెంటర్ నుంచి ఉన్న డివైడర్‌ను అభివృద్ధి పరిచి సుందరీకరించనున్నట్టు తెలిపారు. రుడా వైస్ చైర్మన్ బి.బాలస్వామి, కార్యదర్శి జి.శైలజ, ఈఈ టి.చంద్రశేఖర్, మునిసిపల్ కమిషనర్ బి.శ్రీకాంత్, ఎంపీపీ కాకర్ల సత్యనారాయణ (నారాయుడు) వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

కోదండరాముడిని కొలిచిన ఎమ్మెల్యే జక్కంపూడి



కోదండరాముడిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

దేవరపల్లి: మండలంలోని బందపురం గ్రామంలోని పంచాయతన కోదండరాముడి ఆలయాన్ని సోమవారం వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సందర్శించారు. ఇక్కడి కోదండరాముడికి ఆయన పూజలు చేశారు. ఆలయం వద్ద జరుగుతున్న మహా సుదర్శన సహిత, రాజశ్యామల హవనాల కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజా పాల్గొన్నారు. ఆలయ ప్రధానార్చకుడు దేవులపల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు రాజాకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. కార్యక్రమంలో బందపురం సర్పంచ్, ఆలయ ధర్మకర్త కాట్రగడ్డ పరమేశ్వరరావు (గాంధీ), ఎంపీటీసీ సభ్యుడు సాంతి కాశీవిశ్వనాథం, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సుంకర గంగరాజు, సుంకర రాంబాబు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు పెనుపోతుల సుబ్బారావు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నిడదవోలు: మండలంలోని సమిశ్రగూడేనికి చెందిన కొయ్యే సుబ్బారావు, వీరమల్లు సత్యవతి అనే వారి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నిధులు మంజూరయ్యాయి. కొయ్యే సుబ్బారావుకు రూ.50 వేలు, వీరమల్లు సత్యవతికి రూ.10 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు సోమవారం పట్టణంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో అందజేశారు.

విద్యుత్తు ప్రమాదాలపై సిబ్బందికి అవగాహన

నిడదవోలు: విద్యుత్తు ప్రమాదాల నివారణకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని నిడదవోలు డీఈఈ బి.వీరభద్రరావు అన్నారు. నిడదవోలు విద్యుత్ డీఈఈ కార్యాలయంలో సోమవారం ఓ అండ్ ఎం సిబ్బందికి విద్యుత్తు ప్రమాదాల నివారణ తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఈ వీరభద్రరావు మాట్లాడుతూ ఎక్కడైనా విద్యుత్ స్తంభాలపై మరమ్మతులు వస్తే లైన్ మీద ఎర్త్ వాల్స్ తీసుకుని పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ పథకాలను ఇంటింటా ప్రచారం చేయాలి

కొవ్వూరు: ప్రధాని నరేంద్ర మోదీ తొమ్మిదేళ్ల పాలనలో అందించిన ప్రజా సంక్షేమం కార్యక్రమాలను పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు సూచించారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో సోమవారం నియోజకవర్గ స్థాయి సంయుక్త మోర్చాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొమ్మిదేళ్ల పాలన ప్రచార కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. రాష్ట్రాభివృద్ధి బీజేపీ అందిస్తున్న సహకారాన్ని కరపత్రాల ద్వారా ఇంటింటి ప్రచారం చేయాలని సూచించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిక్కి నాగేంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లలమర్రి మురళీకృష్ణ, పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ కృష్ణ భగవాన్, బీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కాలెపు సత్యసాయి, పట్టణ ఇన్‌చార్జ్ మడిచర్ల రామచంద్రరావు, కొండపల్లి రత్నసాయి పాల్గొన్నారు.

అజయ్‌కుమార్‌కు పలువురి నివాళి

చాగల్లు: వైఎస్సార్ సీపీ నాయకుడు గంగవరపు రాజేంద్రప్రసాద్ కుమారుడు అజయ్‌కుమార్ (25) ఇటీవల గోదావరి నదిలో మునిగి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మీనానగరంలోని వారి కుటుంబ సభ్యులను పలువురు నాయకులు సోమవారం పరామర్శించారు. నిర్మలగిరి మేరీమాత పుణ్యక్షేత్రం డైరెక్టర్ జాన్ పీటర్, హోం శాఖ మంత్రి తానేటి వనిత సోదరుడు జొన్నకూటి కుమార్, వైఎస్సార్ సీపీ మండల గౌర వాధ్యక్షుడు, అధ్యక్షుడు జుట్టా కొండలరావు, చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, ఉయ్యూరి జోషిబాబు, గేడా శ్యామ్ అజయ్ చిత్ర పటానికి నివాళులు ఆర్పించారు.

భూముల సేద్యమునకు కౌలు హక్కునకు బహిరంగ వేలం ప్రకటన

తూర్పుగోదావరి జిల్లా, కొవ్వూరు, గోపాలపురం, దేవరపల్లి మండలములో గల ఈదిగువనుదహరించిన దేవస్థానములకు చెందిన సంపూర్ణ హక్కుభుక్తములో గల ఈ దిగువనుదహరించిన భూములు 2023-2024 నుండి 2025-2026సం. వరకు అనగా 3 సంవత్సరముల కాలమునకు కౌలు సేద్యము చేసుకొను హక్కునకు దేవదాయ ధర్మదాయశాఖ చట్టం 30/1987 జి.ఓ.రెవెన్యూ (ఎండోమెంట్స్-1)శాఖ, తేది.11.03.2001 మరియు ఎం.ఎస్.నెం.425 (ఎండోమెంట్స్-1)శాఖ, తేది.31.05.2015 ప్రకారం దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో దిగువ పట్టికలలో చూపిన తేదీలలో బహిరంగ వేలంపాటలు నిర్వహించబడును. కావున ఆసక్తి గలవారు ఈక్రింది షరతులకు లోబడి వేలం పాటలో పాల్గొనవలసినదిగా కోరుచున్నాము.

శ్రీవెంకటేశ్వర స్వామివారి దేవస్థానం, కుమారదేవం గ్రామం, కొవ్వూరు మండలం, తూ.గో.జిల్లాకు చెందిన భూములు

వ.నెం.	భూమి ఉన్న గ్రామము	సర్వే నెం.	మీస్తీర్ణం య.సెంట్లు	ధరావతు రూ.లు	కౌలు కాలము	బహిరంగ వేలం జరుగు ప్రదేశం,తేది,సమయం
1.	కుమారదేవం	291/5	1-21	10000/-	2023-2024 2025-2026	శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం, కుమారదేవం వద్ద, ది.20.06.2023 మంగళవారం ఉ.గం.11.00లకు

శ్రీమల్లేశ్వర స్వామివారి దేవస్థానం, ధర్మవరం గ్రామం, కొవ్వూరు మండలం, తూ.గో.జిల్లాకు చెందిన భూములు

వ.నెం.	భూమి ఉన్న గ్రామము	సర్వే నెం.	మీస్తీర్ణం య.సెంట్లు	ధరావతు రూ.లు	కౌలు కాలము	బహిరంగ వేలం జరుగు ప్రదేశం,తేది,సమయం
1.	ధర్మవరం	168	2-71	5000/-	2023-2024 2025-2026	శ్రీమల్లేశ్వరస్వామి దేవస్థానం, ధర్మవరం వద్ద, ది.20.06.2023 మంగళవారం మ.గం.1.00లకు

శ్రీభీమలింగేశ్వర స్వామివారి దేవస్థానం, చిట్యాల గ్రామం, గోపాలపురం మండలం, తూ.గో.జిల్లాకు చెందిన భూములు

వ.నెం.	భూమి ఉన్న గ్రామము	సర్వే నెం.	మీస్తీర్ణం య.సెంట్లు	ధరావతు రూ.లు	కౌలు కాలము	బహిరంగ వేలం జరుగు ప్రదేశం,తేది,సమయం
1.	చిట్యాల	152	2-96	10000/-	2023-2024 2025-2026	శ్రీభీమలింగేశ్వరస్వామి దేవస్థానం, చిట్యాల వద్ద, ది.20.06.2023 మంగళవారం మ.గం.3.00లకు
2.	చిట్యాల	227/5 & 269/1	1-23 & 3-79	10000/-	2023-2024 2025-2026	

శ్రీవెంకటేశ్వర & సీతారామ స్వామివారి దేవస్థానం, గోపాలపురం గ్రామం మరియు మండలం, తూ.గో.జిల్లాకు చెందిన భూములు

వ.నెం.	భూమి ఉన్న గ్రామము	సర్వే నెం.	మీస్తీర్ణం య.సెంట్లు	ధరావతు రూ.లు	కౌలు కాలము	బహిరంగ వేలం జరుగు ప్రదేశం,తేది,సమయం
1.	వెంకటాయపాలెం	170/1	2-99	5000/-	2023-2024 2025-2026	గ్రామ పంచాయతీ కార్యాలయం, వెంకటాయపాలెం ది.20.06.23 మంగళవారం సా.గం.4.00లకు
2.	గోపాలపురం	76	3-74	10000/-	2023-2024 2025-2026	శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం, గోపాలపురం వద్ద, ది.21.06.2023 బుధవారం సా.గం.3.00లకు
3.	వెల్లచింతలగూడెం	374/1	0-71	5000/-	-do-	-do-

శ్రీమదనగోపాల స్వామివారి దేవస్థానం, యర్నగూడెం గ్రామం, దేవరపల్లి మండలం, తూ.గో.జిల్లాకు చెందిన భూములు

వ.నెం.	భూమి ఉన్న గ్రామము	సర్వే నెం.	మీస్తీర్ణం య.సెంట్లు	ధరావతు రూ.లు	కౌలు కాలము	బహిరంగ వేలం జరుగు ప్రదేశం,తేది,సమయం
1.	యర్నగూడెం	314	16-00	50000/-	2023-2024 2025-2026	శ్రీమదనగోపాలస్వామి దేవస్థానం, యర్నగూడెం వద్ద, ది.21.06.2023 బుధవారం ఉ.గం.10.30లకు
2.	యర్నగూడెం	364	10-59	50000/-	-do-	-do-
3.	యర్నగూడెం	312	10-53	50000/-	-do-	-do-

శ్రీమదనగోపాల మరియు కార్యసిద్ధేశ్వర స్వామివారి దేవస్థానం, చిన్నాయిగూడెం గ్రామం, దేవరపల్లి మండలం, తూ.గో.జిల్లాకు చెందిన భూములు

వ.నెం.	భూమి ఉన్న గ్రామము	సర్వే నెం.	మీస్తీర్ణం య.సెంట్లు	ధరావతు రూ.లు	కౌలు కాలము	బహిరంగ వేలం జరుగు ప్రదేశం,తేది,సమయం
1.	యాదవోలు	643	8-00	8000/-	2023-2024 2025-2026	శ్రీకార్యసిద్ధేశ్వర స్వామి దేవస్థానం, చిన్నాయిగూడెం వద్ద, ది.21.06.2023 బుధవారం మ.గం.1.00లకు
2.	చిన్నాయిగూడెం	478/2	3-83	4000/-	-do-	-do-
3.	చిన్నాయిగూడెం	474/2	1-85	4000/-	-do-	-do-

వేలంపాట షరతులు : 1.ఈవేలంపాట సదరు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారిచే ఉన్నతాధికారుల ఉత్తర్వులకు లోబడి నిర్వహించబడుచున్నది. 2. దేవస్థానమునకు ఏవిధమైన బకాయిలు వున్న వారుగానీ, దేవస్థానముతో ఎట్టి లావాదేవీలు వున్న వారుగానీ పాటలో పాల్గొనరాదు. పాట పాడుటకు తగిన అర్హత లేనివారిని పాటలో పాల్గొనకుండా చేయుటకు కార్యనిర్వహణాధికారి వారికి అధికారము కలదు. 3.అంగీకరింపబడిన పాటదారు పాటకొట్టి వేసిన వెంటనే ఒకసం.రం. శిస్తుసొమ్ము చెల్లించు నిర్ణయం. 4.ఇతర వివరములకు కార్యనిర్వహణాధికారిని సెల్ నెం.92908 79873 సంప్రదించవలెను.

తేది.10-06-2023 కార్యనిర్వహణాధికారి

విద్యా వ్యవస్థలో పెనుమార్పులు

- గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు
- పాఠశాలల్లో విద్యార్థులకు జగనన్న విద్యా కానుకల పంపిణీ



తాళ్లపూడి జెడ్పీ హైస్కూల్లో కిట్లు పొందిన విద్యార్థులతో ఎంపీపీ పోశిరాజు, పోశిన శ్రీలేఖ



పెరవలి మండలం ఖండవల్లి హైస్కూల్లో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్ చేతుల మీదుగా..

దేవరపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకువచ్చి కార్పొరేట్ కంటే మెరుగైన విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్నారని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. ఈ నియోజకవర్గంలోని నాలుగు మండలాల విద్యార్థులకు దేవరపల్లిలోని జెడ్పీ హైస్కూల్ వద్ద జగనన్న విద్యా కానుకలను ఎమ్మెల్యే తలారి సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 23 వేల మంది విద్యార్థులకు ఈ కానుకలు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో బడులు తెరిచిన ఆరు నెలలకు కూడా పుస్తకాలు సరఫరా లేక ఇబ్బంది పడేవారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, ఎంపీపీ కేవీకే దుర్గారావు, జెడ్పీటీసీ సభ్యురాలు పొట్టి స్వర్ణలత, సర్పంచ్ కడిమి వీరకుమారి, గోపాలపురం ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, ఎంఈఓలు శ్రీనివాసరావు, తిరుమలదాస్, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండలంలో రూ.3.12 కోట్ల వ్యయంతో చేపడుతున్న జల్‌జీవన్ మిషన్ పనులకు ఎమ్మెల్యే తలారి వెంకట్రావు శంకుస్థాపన చేశారు.

కార్పొరేట్ స్కూళ్లతో పోటీ పడేలా..

నిడదవోలు: నాణ్యమైన చదువుతోనే పేదరికం పోతుందనే ఉద్దేశంతో కార్పొరేట్ స్కూళ్లతో పోటీ పడేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. పట్టణంలోని జెడ్పీ బాలికల హైస్కూల్లో సోమవారం ఆయన విద్యార్థినులకు జగనన్న విద్య కానుక కిట్లను పంపిణీ చేశారు. అనంతరం హెచ్ఎం సీహెచ్ పద్మ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గంలో దాదాపు 15 వేల కిట్లను విద్యార్థులకు పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంఈవో కిషోర్‌కుమార్, ఎంపీడీవో పి.శామ్యూల్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు గంగుల వెంకటలక్ష్మి, యలగాడ బాలరాజు, ఆ వార్డు కౌన్సిలర్ ముండండి మాణిక్యమాల, జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యక్షుడు ఎస్కే వజీరుద్దీన్, ఎస్కే చాన్‌బాషా, కౌన్సిలర్లు, విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపూడి: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల్లో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోశిన శ్రీలేఖల చేతుల మీదుగా విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను అందజేశారు. వేగేశ్వరపురంలో సర్పంచ్ పరశు రామారావు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ శ్రీలేఖ, ఎంఈవో సత్యనారాయణ చేతుల మీదుగా విద్యార్థులకు కిట్లు అందజేశారు. ఎంఈవో వై.సత్యనారాయణ, వైస్ ఎంపీపీ కోదాటి కనకయ్య, ఎంపీటీసీ సభ్యురాలు నాయుడు విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: ఉండ్రాజవరం ఉన్నత పాఠశాలలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావుతో కలిసి ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి, హెచ్ఎం వి.విశ్వప్రసాద్ విద్యార్థులకు జగనన్న విద్యాకానుకలు పంపిణీ చేశారు. అలాగే వేలివెన్ను ఉన్నత పాఠశాలలో జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య, హెచ్ఎం ఎం.వెంకటపతిరావు, వడ్లూరు హైస్కూల్లో సర్పంచ్ రఘుమండ తేజశ్రీ, విద్యా కమిటీ చైర్మన్ బయ్యే సత్తిపండు, హెచ్ఎం ఎం.సత్యవాణి కానుకలు అందించారు. అలాగే పలు పాఠశాలల్లో సర్పంచులు, విద్యా కమిటీ చైర్మన్లు కానుకల కిట్లు అందజేశారు.

చాగల్లు: మార్కొండపాడు జెడ్పీ హైస్కూల్లో ఎంపీపీ మట్టా వీరాస్వామి విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. ఊనగట్ల హైస్కూల్లో సర్పంచ్ మట్టా వెంకట్రావు చేతుల మీదుగా కిట్లు అందజేశారు. బ్రాహ్మణగూడెం జెడ్పీ హైస్కూల్లో వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్కూరి దొరయ్య చేతుల మీదుగా కిట్లు పంపిణీ చేశారు. సర్పంచ్ గురువెల్లి కుమారి, ఎంపీటీసీ సభ్యుడు ప్రత్తిపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. చంద్రవరంలో సర్పంచ్ మద్దిపాటి శ్రీరామమూర్తి, బండి అశోక్‌బాబు తదితరులు కిట్లు పంపిణీ చేశారు. చాగల్లు, చిక్కాల, కలవలపల్లి గ్రామాల్లోనూ విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు.

పెరవలి: ఖండవల్లి హైస్కూల్ విద్యార్థులకు ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్ విద్యాకానుక కిట్లు పంపిణీ చేసారు. కార్యక్రమంలో ఆయా ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు వైఎస్సార్‌సీపీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు

మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారాలు

నల్లజర్ల: గాండ్ల, తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో టెన్త్, ఇంటర్ మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారాలు, గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. దూబచర్లలోని సంఘమిత్ర స్కూల్లో సోమవారం ఈ కార్యక్రమం జరిగింది. గ్రోసు గోపాలయ్య స్మారక ప్రతిభా పురస్కారాలను గాండ్ల, తెలికుల సంక్షేమ సంఘం నాయకుడు అంబటి గురుమూర్తి వారికి అందజేశారు. పదో తరగతిలో పాపోలు ఆంజనేయ (586 మార్కులు), ముత్తంశెట్టి జయశ్రీ దుర్గ (580), జి.ధాత్రిశ్రీ సాయి అన్విత (575), తెర్లాపు తేజశ్రీ (556)లకు ఈ పురస్కారాల కింద గోల్డ్ మెడల్, సర్టిఫికెట్, మెమెంటోలతో పాటు రూ.5 వేల నగదు పురస్కారాలు అందజేశారు. అలాగే ఇంటర్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన వంగల ముఖేష్, పాపోలు యశస్విని సాయిశ్రీ , చందన, బిక్కంటి మహేష్‌లకు కూడా ఈ పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి పాపోలు వెంకట శ్రీనివాస్, కోశాధికారి చెన్నం వెంకటేశ్వరరావు, కెల్లా గణేష్, దూబచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.